# విశాలాంధ్ర ప్రాంతీయం
## గుంటూరు, బాపట్ల, పల్నాడు

## చిన్నారుల ప్రతిభను ప్రోత్సహించాలి

విశాలాంధ్ర-గుంటూరు : స్థానిక మల్లికార్జునపేటలోని సెయింట్ ఆన్స్ మనోవికాస కేంద్రంలో ముందస్తు బాలల దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన న్యాయవాది మాజేటి లక్ష్మీ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, వారిలో దాగిన ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించడం ద్వారా సమాజానికి దోహదపడే అద్భుతాలను సృష్టిస్తారని అన్నారు. ఈ సందర్భంగా క్రాఫ్ట్, పేపర్ ఆర్ట్సలతో పాటు పర్యావరణం, విద్యపై చిన్నారులు తయారు చేసిన ప్రాజెక్టులను ఆమె సందర్శించారు. వారి ప్రతిభను చూసి ముగ్ధులయ్యారు. వీరికి శిక్షణ ఇస్తున్న సిబ్బందిని ఆమె అభినందించారు. అనంతరం చిన్నారులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ఈద, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-పొన్నూరు : సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి కుటుంబాన్ని ఆదుకునే విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య పేర్కొన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని మునిపల్లె గ్రామంలో శుక్రవారం ఆయన పాల్గొన్నారు. మహిళామణుల హారతులతో ఆహ్వానం పలికారు. రెండు సీసీ రోడ్లను ఆయన ప్రారంభోత్సవం చేశారు. సంక్షేమ పథకాల బుక్ లెట్స్‌ను అందిస్తూ జగనన్న సుపరిపాలన గురించి అందరికీ వివరించుకుంటూ ఆయన ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషమాంబ, గ్రామ సర్పంచ్ స్వరూపారాణి, రాష్ట్ర ఇరిగేషన్ శాఖ డైరెక్టర్ దాసరి నారాయణరావు, జిల్లా వ్యవసాయ శాఖ సలహా మండల డైరెక్టర్ బొద్దులూరి రంగారావు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయురాలిగా ఖైరున్నీసాబేగం

విశాలాంధ్ర-పొన్నూరు : భారతదేశ ప్రథమ విద్య శాఖ మంత్రిగా పనిచేసిన మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించే విద్యా దినోత్సవవంలో భాగంగా చేపట్టిన ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికలో పొన్నూరు మండలం మాచవరం గ్రామానికి చెందిన షేక్ ఖైరున్నిసా బేగం ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయురాలినిగా ఎంపికయ్యారు. గుంటూరు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో శుక్రవారం జరిగే విద్యా దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఆమె అవార్డును అందుకోనున్నారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు అభినందించారు. మాచవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు, ఏపీటీఎఫ్ పొన్నూరు మండల అధ్యక్షులు ఎంఎంఖుద్దూస్, ప్రధానకార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు, శివరామకృష్ణ, షేక్ బద్రుద్దీన్, షేక్ హబీబ్, సీహెచ్ వెంకటేశ్వర్లు తదితరులు ఆమెను అభినందించారు.

## 'భారత జాతీయోద్యమం-మహోజ్వల వారసత్వం' పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర-గుంటూరు : పీడీఎస్‌ఓ-ఎన్‌వైఎస్ ప్రచురించిన 'భారత జాతీయోద్యమం-మహోజ్వల వారసత్వం' పుస్తక ఆవిష్కరణ సభ అభ్యుదయ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జరిగింది. ఈ సభకు పీడీఎస్‌ఓ రాష్ట్ర కోశాధికారి ఎల్.భాను అధ్యక్షత వహించారు. ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.బసవలింగారావు పుస్తకాన్ని ఆవిష్కరిస్తూ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఒకవైపు ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ పేరుతో సంబరాలు జరిపారని, మరోవైపు జాతీయోద్యమ చరిత్రను వక్రీకరిస్తూ పాఠ్యాంశాలలో చొపిస్తున్నారన్నారు. సోషల్ మీడియాలో ప్రొఫైల్ పిక్‌గా జాతీయ జెండాను పెట్టుకోవడమే దేశభక్తిగా ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. బ్రిటిష్ వలసవాద పాలనకు వ్యతిరేకంగా రైతులు, గిరిజనులు, కార్మికులు, మహిళలు, విద్యార్థులు, యువత ప్రాణాలొడ్డి పోరాడారని, వారి త్యాగాల స్ఫూర్తితో నేటి యువతరం పోరాడాలనే ఉద్దేశంతో ప్రచురించిన ఈ పుస్తకం అందరూ తప్పక చదవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎన్‌వైఎస్, పీడీఎస్‌ఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఎస్‌కే బాషా, ఎ.సురేష్‌లు మాట్లాడుతూ బ్రిటీష్ పాలకుల దోపిడీ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా రైతులు, గిరిజనులు, కార్మికులు, మహిళలు, విద్యార్థులు, యువత సమిష్టిగా అశేష త్యాగాలతో చేపట్టిన ఉద్యమాల వివరాలతో, సంపూర్ణ స్వాతంత్ర్యమే ఆశయంగా వారు చేపట్టిన ఈ ఉద్యమాల లక్ష్యాలు సాధింపబడ్డాయా?! నేడు విదేశీ కంపెనీలు దేశాన్ని దోచుకుంటున్న పరిస్థితులు ఈ పుస్తకంలో చక్కగా వివరించారని అన్నారు.

## మోదీ పర్యటనపై వామపక్షాల నిరసన

విశాలాంధ్ర-తాడికొండ : ప్రధాని మోదీ విశాఖపట్నం పర్యటనను నిరసిస్తూ వామపక్ష పార్టీలు సీపీఐ, సీపీఎం నాయ కులు శుక్రవారం తాడికొండ బస్టాండ్ సెంటర్లో నిరసన చేపట్టారు. మోదీ డౌన్ డౌన్ గో బ్యాక్ మోదీ అంటూ నినాదాలు చేశారు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా అమ్మి వేస్తుందని ధ్వజమెత్తారు. విభజన హామీ లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పరిరక్షించాలని, పోలవరం పనులను త్వరితగతిన పూర్తిచేయాలని కోరారు. మోదీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తుందని విమర్శించారు. తుళ్లూరు లైబ్రరీ సెంటర్లో సైతం నిరసన చేపట్టారు. పలుచోట్ల ఏఐటీయూసీ రాజధాని ప్రాంత కార్యదర్శి జీవీ రాజు, సీపీఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ళ శివశంకరరావు, నాయకులు షేక్ నాగుల్ మీరా, ఖమ్మంపాడుదేవుని దయ, రత్న రాజు, ఫ్రాన్సిస్, సీపీఎం నాయకులు రవి, చింతల భాస్కరరావు, భాగ్యరాజు, రత్నరాజు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

విశాలాంధ్ర-మేడికొండూరు: సెంటర్లో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు తీవ్ర గాయాల పాలయ్యారు. గుంటూరు నుంచి సత్తెనపల్లి వైపు స్పోర్ట్స్ బైక్‌పై అతివేగంతో వెళుతున్న యువకులు మేడికొండూరు గ్రామానికి చెందిన కొత్తూరి పరమేశ్వర రావు స్కూటీని బలంగా ఢీకొట్టడంతో ఆయన తలకు బలమైన గాయాలయ్యాయి. బైక్ పై వెళుతున్న యువకులలో ఒకరికి తీవ్ర గాయాలు కాగా మరొకరు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. స్థానికులు వెంటనే ముగ్గురు యువకులను చికిత్స నిమిత్తం 108 వాహనంలో గుంటూరు ఆస్పత్రికి తరలించారు. బైక్ పై వెళుతున్న యువకుల వివరాలు తెలియాల్సి ఉంది. విషయం తెలుసుకున్న మేడికొండూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సీఎం జగన్‌కు ఘన స్వాగతం..

విశాలాంధ్ర-గుంటూరు : భారతదేశ మొట్టమొదటి విద్యా శాఖా మంత్రి జనాబ్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ 135వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగిన రాష్ట్ర స్థాయి మైనారిటీల సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవంలో పాల్గొనేందుకు విచ్చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి పోలీసు కవాతు మైదానంలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్ద రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున, శాసన మండలి చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, నగర మేయర్ కావటి శివనాగమనోహర నాయుడు, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, నగర కమిషనర్ కీర్తి చేకూరి, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్, జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ హెనీ క్రిస్టీనా, శాసనమండలి ప్రభుత్వ విప్ డొక్కా మాణిక వరప్రసాద్, శాసనమండలి సభ్యులు లేళ్ళ అప్పిరెడ్డి, మురుగుడు హనుమంతరావు, కల్పలతా, లక్ష్మణ రావు, శాసనసభ్యులు మేకతోటి సుచరిత, మహమ్మద్ ముస్తఫా, మద్దాళి గిరిధర్, అన్నాబత్తుని శివకుమార్, ఉండవల్లి శ్రీదేవి పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. ముఖ్యమంత్రికి పుష్పగుచ్చాలు అందించిన వారిలో రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ దేవళ్ళ రేవతి, ఆప్కో చైర్మన్ చిల్లపల్లి నాగేశ్వరరావు, రాష్ట్ర కుమ్మరి శాలివాహన చైర్మన్ మండేపూడి పురుషోత్తం, రాష్ట్ర కృష్ణ బలిజ, పూసల కార్పొరేషన్ చైర్‌పర్సన్ కోలా భవానీ, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ చైర్‌పర్సన్ ముంతాజ్ పఠాన్, మార్కెట్ యార్డు చైర్మన్ చంద్రగిరి ఏసురత్నం, జీడీసీసీ బ్యాంక్ చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు, డీసీఎంఎస్ చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మీ, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్లు వనమా బాల వజ్రబాబు, సజీలా, వైసీపీ నాయకులు మర్రి రాజశేఖర్, మోదుగుల వేణుగోపాల రెడ్డి ఉన్నారు. అనంతరం ముఖ్యమంత్రి పోలీసు కవాతు మైదానము నుంచి ప్రత్యేక బస్సులో రోడ్డుకు ఇరువైపులా ఉన్న విద్యార్థులకు, ప్రజలకు అభివాదం చేస్తూ శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఏర్పాటు చేసిన సభా వేదిక వద్దకు చేరుకున్నారు.

## ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

విశాలాంధ్ర-గుంటూరు : ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఈ నెల 11 నుంచి 13వ తేది వరకు జరుగుతున్న 6వ రాష్ట్ర స్థాయి రెవెన్యూ క్రీడలు, సాంస్కృతిక ఉత్సవాలు-2022లో భాగంగా మొదటి రోజు శుక్రవారం రెవెన్యూ ఉద్యోగులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఉద్యోగులు ప్రదర్శించిన శాస్త్రీయ, జానపద, సినీ గీతాలాపనలు, నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకు న్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖర రావు, ఏపీ ఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి చేబ్రోలు కృష్ణమూర్తి, ఏపీ ఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వామపక్షాలు, కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన

విశాలాంధ్ర-మంగళగిరి : నరేంద్ర మోదీ విశాఖపట్నం పర్యటనను వ్యతిరేకిస్తూ శుక్రవారం మంగళగిరి పట్టణంలో సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్, సీపీఐ ఎంఎల్ పార్టీల ఆధ్వర్యంలో పాత బస్టాండ్ సెంటర్లో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. గో బ్యాక్ నరేంద్ర మోదీ అంటూ నినాదాలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు బీజేపీ ప్రభుత్వం నష్టం చేసిందని ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ విమర్శించారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వలేదని, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కార్పొరేట్లకు కారుచౌకగా అమ్మడానికి సిద్ధమయ్యారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య, సీనియర్ నాయకులు అన్నవరపు ప్రభాకర్, చిన్ని సత్యనారాయణ, కాబోతు ఈశ్వరరావు, ముసునూరు సుహాస్, గంజి వెంకయ్య, షేక్ జాన్ సైదా, పంతగాని మరియదాసు, ఉడతా శ్రీను, సీపీఎం సీనియర్ నాయకులు జేవీ రాఘవులు, సీపీఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ఎస్ చెంగయ్య, సీపీఎం పట్టణ కార్యదర్శి వై.కమలాకర్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వీవీ జవహర్లాల్, ఎం.బాలాజీ, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాలకృష్ణ, పట్టణ నాయకులు కె.ఏడుకొండలు, సీపీఐ ఎంఎల్ నాయకులు కె.కోటేశ్వరరావు, ఆదినారాయణ, వి.దుర్గా ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి నాగ కుమార్, జి.వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్టీల్ ప్లాంట్ ప్రభుత్వమే నిర్వహించాలి: వెలుగూరి

విశాలాంధ్ర-గుంటూరు : విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రభుత్వమే నిర్వహించాలని ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి డిమాండ్ చేశారు. ప్లాంట్‌కు గనులు కేటాయించి నూటికి నూరు శాతం సామర్థ్యంతో నిర్వహించాలన్నారు. ఆయా డిమాండ్ల సాధనకై విశాఖ ఉక్కు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో మోదీ గో బ్యాక్ అనే నిరసన కార్యక్రమాన్ని గుంటూరు శంకర్ విలాస్ సెంటర్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెలుగూరి రాధాకృష్ణమూర్తి, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజి, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిన ప్రధాని నరేంద్ర మోదీ ఏ ముఖంతో విశాఖపట్నంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారో చెప్పాలన్నారు. నష్టాల పేరుతో విశాఖ ఉక్కు పరిశ్రమను కారుచౌకగా విదేశీ పెట్టుబడుదారులకు అమ్మటం దారుణమన్నారు. రాష్ట్రాన్ని విభజించేటప్పుడు విభజన చట్టంలోని హామీలను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి లేదా అని వారు ప్రశ్నించారు. ఒకవైపు విశాఖ రైల్వే జోన్‌ను మార్చివేసి అభివృద్ధి చేస్తామనటం ఎంతవరకు సబబని నిలదీశారు. రాష్ట్రంలో ఉన్న ఏకైక ఉక్కు పరిశ్రమను నష్టాల పేరుతో విదేశీ కంపెనీలకు అమ్మటం సరైనది కాదన్నారు. ఇప్పటికైనా విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రభుత్వం నిర్వహించాలని, స్టీల్ ప్లాంట్ నిర్వహణకు గనులు కేటాయించాలని, విభజన చట్టంలోని హామీలను వెంటనే అమలు చేస్తామని ప్రధానమంత్రి శనివారం జరిగే బహిరంగ సభలో ప్రకటన చేయాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ హనుమంతురావు, సీఐటీయూ పశ్చిమ కమిటీ ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు తదితరులు ప్రసంగించారు.

ఈ నిరసన కార్యక్రమానికి సీఐటీయూ తూర్పు కమిటీ ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు, ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి ఆకిటి అరుణకుమార్‌లు అధ్యక్షత వహించగా సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, ఏఐటీయూసీ నగర అధ్యక్షులు రావుల అంజిబాబు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి, ఏఐటీయూసీ నాయకులు పుప్పాల సత్యనారాయణ, సీపీఐ నాయకులు జంగాల చైతన్య, బి.వెంకటేశ్వరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆబ్జెక్టివ్ కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

విశాలాంధ్ర-తెనాలి : స్థానిక స్టేషన్ రోడ్డులోని వైష్ణవి జూనియర్ కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆబ్జెక్టివ్ కంప్యూటర్ ల్యాబ్‌ను ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ స్థాయిలో జాతీయ పరీక్షలకు సంబంధించి ఎప్పటికప్పుడు నూతన పద్ధతిని తెలుసుకోవటానికి ఆబ్జెక్టివ్ కంప్యూటర్ ల్యాబ్ చాలా సహాయపడుతుందన్నారు. అధునాతన పద్ధతులను ఎప్పటికపుడు విద్యార్థులు అందిపుచ్చుకుని ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. కళాశాల ప్రిన్సిపల్ పాటిబండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ తెనాలిలో ప్రప్రథమంగా ఆబ్జెక్టివ్ విధానంలో జాతీయ స్థాయిలో ఐఐటి, నీట్, ఎంసెట్, ప్రముఖ కార్పొరేట్ కంపెనీల ప్లేస్‌మెంట్ లాంటి పరీక్షలకు ఆన్‌లైన్‌లో ఎగ్జామ్స్ ప్రిపేర్ కావడానికి జాతీయ స్థాయి ఎగ్జామ్స్ జరిగే విధంగా ఏర్పాటు చేశామన్నారు.

## వైసీపీకి మైనారిటీ దినోత్సవం జరుపుకునే హక్కు లేదు

విశాలాంధ్ర-గుంటూరు : మైనారిటీల అభివృద్ధిలో ముఖ్యభాగమైన విద్య, ఉపాధి అవకాశాలను తొలగించి మత సామరస్యాన్ని దెబ్బతీస్తూ ప్రజల్లో అలజడులు సృష్టిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి మైనారిటీ దినోత్సవం జరుపుకునే హక్కు లేదని గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు. వైసీపీ ప్రభుత్వ చర్యలను ఖండిస్తూ స్థానిక పార్టీ జిల్లా కార్యాలయంలో టీడీపీ మైనారిటీ విభాగం ఆధ్వర్యంలో 'జగన్ కో హటావో మైనారిటీకో బచావో' నినాదంతో శుక్రవారం నిరసన దీక్ష నిర్వహించారు. మౌలానా అబుల్ కలాం జయంతి సందర్భంగా కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ మైనారిటీల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించిన మహోన్నతమైన వ్యక్తి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని అన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుంచి నేటి వరకు మైనారిటీల పట్ల అనేకరకాలుగా వివక్షత చూపుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు జీవీ ఆంజనేయులు, గుంటూరు తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జ్ నసీర్ అహ్మద్, నగర పార్టీ అధ్యక్షులు డేగల ప్రభాకర్, షేక్ అబ్దుల్ గని, షేక్ లాల్ వజీర్, షేక్ జానీ బేగం, షేక్ రిజ్వానా, షేక్ రుస్తుంబాబు, షేక్ ఫిరోజ్, కేఎంఈ హుస్సేన్, మహమ్మద్ హఫీజ్, షేక్ సుభాని, షేక్ బాజీ, పఠాన్ జమీర్ ఖాన్, షేక్ రహీం, షేక్ నాగులమీరా బాబు, మహమ్మద్ సీఫ్, అన్నాబత్తుని జయలక్ష్మి, పోతురాజు సమత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లాఫింగ్ క్లబ్ ఉత్సవాలు

విశాలాంధ్ర-గుంటూరు : లాఫింగ్ క్లబ్ ఏర్పడి 15 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆ క్లబ్ వ్యవస్థాపకులు షేక్ లాల్ వజీర్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో లాఫింగ్ క్లబ్ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉదయం ఫిజికల్ ఎక్సర్ సైజులు చేశారు. అనంతరం లాల్ వజీర్ మాట్లాడుతూ నవ్వటం వలన ఇన్నర్ హ్యాపీ నెస్‌తో పాటు శ్వాస తీసుకోవటం సులువుగా ఉంటుందన్నారు. బాడీలోని కొవ్వు కూడా కరుగుతుందని చెప్పారు. తొండేపి హనుమంతరావు ఆలోచన మేరకు ఎన్టీఆర్ స్టేడియంలో లాఫింగ్ క్లబ్ ఏర్పాటు చేసినందున ఆయనను ప్రొఫెసర్ మువ్వల రామారావు, ఆర్వీఆర్ కాలేజీ హెచ్‌ఓడీ శాలువా, మెమెంటోతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అధ్యక్షులు చెలికాని సీతారామయ్య, గవర్నర్-203 గ్రంధి హనుమంతరావు, పెద్ది శివరామ ప్రసాద్, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, రాజేంద్రప్రసాద్, సద్గుణరావు, ధర్మ కిషోర్, కమల, వై.లక్ష్మి, నూర్జహాన్ బేగం, శృతి, కీర్తి, సామ్రాజ్యం, సంధ్యారాణి, స్వర్ణ కుమారి, సుబ్బమ్మ, లక్ష్మీ తులసి, వీర రత్నం తదితరులు ఉన్నారు.

## ములాయం ఆశయాలు కొనసాగించాలి : క్రాంతికుమార్

విశాలాంధ్ర-గుంటూరు: బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు ములాయాం సింగ్ యాదవ్ అని ఆయన ఆశయాలను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ ముందుడగు వేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి కుమ్మర క్రాంతి కుమార్ అన్నారు. సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు, ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ములాయం సింగ్ యాదవ్ సంస్మరణ సభ స్థానిక చుట్టుగుంటలోని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా క్రాంతి కుమార్ మాట్లాడుతూ మండల్ సిఫార్సుల అమలు కోసం నిరంతరం పోరాడటమే కాకుండా అప్పటి వరకు కేవలం ఆధిపత్య కులాల చేతిలో మాత్రమే ఉన్న రాజకీయాలను వెనకబడిన కులాలకు పరిచయం చేసి అన్నీ కులాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించి ప్రతీ కులం నుంచి కూడా ఒక గొప్ప నాయకుడిని తయారు చేసిన నిజమైన లీడర్ ములాయం సింగ్ యాదవ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు, జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు బోనబోయిన శ్రీనివాస యాదవ్, సమాద్ వాద్ పార్టీ రాష్ట్ర నాయకులు మధు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వర రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లె ఈశ్వర్ రావు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నిమ్మల శేషయ్య, అఖిల భరత మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పుటూరి పేరయ్య తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పారేపల్లి మహేష్, బీసీ రాష్ట్ర నాయకులు దాసరి శివకుమార్, రామకృష్ణ, బీసీ నాయకులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధిలో అబుల్ కలాం పాత్ర గణనీయం..

విశాలాంధ్ర-గుంటూరు : స్వతంత్ర భారత తొలి విద్యాశాఖ మంత్రిగా ఉన్నత విద్యా మండళ్ళు, ఐఐటీలు, ఐఐఎంలు ఏర్పాటు చేయటం ద్వారా దేశాన్ని విద్య ద్వారా అన్ని రంగాలు అభివృద్ధి చెందటంలో తొలి పునాదులు వేసిన డాక్టర్ అబుల్ కలాం ఆజాద్ చిరస్మరణీయులని అహల్య ట్రస్టు నిర్వాహకులు డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్ అన్నారు. జాతీయ విద్యా దినోత్సవం పురస్కరించుకొని స్థానిక రైలుపేట కన్నా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో అహల్య ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, విద్య ఉపకారణాలు శుక్రవారం అందజేశారు. డాక్టర్ రాజకుమారి మాట్లాడుతూ విద్యార్థులు అబుల్ కలాంను స్ఫూర్తిగా తీసుకొని తాము ఎంచుకున్న లక్ష్యాలను సాధించాలని కోరారు. సభకు అధ్యక్షత వహించిన కన్నా విద్యాసంస్థల అధినేత కన్నా మాస్టర్ మాట్లాడుతూ అగ్రభారత నిర్మాణంలో విద్యార్థులే మూల స్తంభాలన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్ కుమార్ జైన్, ప్రిన్సిపల్ శ్రీదేవి, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**జైన్ హైస్కూల్లో:** జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. స్వతంత్ర్య సమరయోధులు, భారత తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జైన్ హైస్కూల్ డైరెక్టర్ ఎండీ మున్ను పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యా వికాసానికి ఆయన చేసిన కృషి అభినందనీయ మని అన్నారు. విద్యా హక్కు చట్టాలకు రూపకల్పన చేసిన మహనీయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.కనకదుర్గ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఉర్దూ పాఠశాలల ఉప తనిఖీ అధికారి కార్యాలయంలో:**

మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఉర్దూ పాఠశాలల ఉప తనిఖీ అధికారి గుంటూరు కార్యాలయంలో ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉర్దూ డీఐ ఎండీ ఖాసిం మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్వతంత్ర భారతదేశానికి మొట్ట మొదటి విద్యా శాఖ మంత్రిగా ఎన్నో సంస్కరణలు చేశారని, వాటి ఫలితంగా భారతదేశంలో మైనార్టీ విద్యకు పునాది పడిందన్నారు. అప్పటి నుంచి నేటికీ కూడా అవే సంస్కరణలు కొనసాగుతున్నాయని చెప్పారు. విద్యార్థులు అలాంటి మహనీయుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ ఉపాధ్యాయ సంఘం నాయకులు కలీం, షబ్బీర్ అహ్మద్, జఫరుల్లాఖాన్, హసన్ బేగ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**కాకుమాను మండల పరిషత్ పాఠశాలలో:**

విద్య ద్వారానే సామాజిక, ఆర్థిక అభివృద్ధి సాధ్యమని, విద్య వలన సమాజంలో మనిషికి విలువ పెరుగుతుందని, విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యపడుతుందని ప్రధానోపా ధ్యాయులు గేరా మోహనరావు అన్నారు. ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా శుక్రవారం కాకుమాను మండల పరిధిలోని అప్పాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చర్చి కాంపౌండ్‌లో జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గేరా మోహనరావు మాట్లాడుతూ అబుల్ కలాం ఆజాద్ జీవితాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.

**దేగల ప్రభాకర్ కార్యాలయంలో:**

మైనారిటీల అభ్యున్నతికి సేవలు అందించిన మహోన్నతమైన వ్యక్తి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ అన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని అర్బన్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లా డుతూ మైనారిటీలపై వివక్షత, అణచివేత లేని సమాజాన్ని ఆశించిన వ్యక్తి మౌలా నా అబుల్ కలాం ఆజాద్ అని కొనియాడారు. ఇటువంటి వ్యక్తులు దేశానికి ఆదర్శమని అన్నారు. తెలుగుదేశం పార్టీ సైతం ఆయన అడుగుజాడల్లో నడుస్తూ విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. సయ్యద్ షబ్బీర్, మొహమ్మద్ సీఫ్, సయ్యద్ ఫిరోజ్, నాగుల్ మీరా బాబు, ఇంతియాజ్, షేక్ బషీర్, చౌదరి శ్రీను, శేఖర్ యాదవ్, బండ్ల మూడి మధు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పెదకాకాని : పెదకాకాని గ్రంథాలయాధికారి ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ(ఎల్ఈ) స్కూల్ హెచ్ఎం కె.సుఖవేణి, విద్యార్థులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, ELLENGEVELIL JACOB GEORGE (Old Name) S/o. (Late) ELENJIVELIL DEVASSY GEORGE R/o. D.No.5-88-7, Lakshmipuram, 3rd Lane, Near Harihara Mahal, Guntur, Guntur District - 522007, A.P., have changed my name to ELENJIVELIL JACOB GEORGE. Hereafter my name is known as ELENJIVELIL JACOB GEORGE.

మహారాజశ్రీ నరసరావుపేట XIII అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో
M.v.o.p : 47/2021
గుంజి ఏడుకొండలు - పిటిషనర్
వర్సెస్
భువనగిరి వెంకయ్య మరియు 2 ఇతరులు - రెస్పాండెంట్లు
టు,
సాగి వెంకట సుబ్బారావు, తండ్రి కోటేశ్వరరావు
ఆర్/ఓ. డోర్‌నెం: 12-21-81/ఏ-7 సతీష్‌రోడ్, ప్రకాశ్‌నగర్ నరసరావుపేట, పల్నాడు జిల్లా.
పై నెంబరు గల దావాలో 2వ ప్రతివాది అయిన మీకు ఎన్ని పర్యాయములు శ్రీకోర్టు వారి నుండి మీకు దావా సమన్లు పంపినసూ బుద్ధిపూర్వకంగానే తీసుకొనక కాలయాపన చేయుచున్నందు వలన, సదరు దావా ది.30-11-2022వ తేదీన వాయిదా ఉన్నదని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయ మని, శ్రీ కోర్టు వారు ఆర్డర్ వేసియున్న తరిమిలా సదరు వాయిదా రోజున శ్రీకోర్టు వారి ఎదుట ఉదయం 10.30గం॥లకు వారు స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలియజేయవలెను, లేనిచో సదరు దావాను మీ పరోక్షమున తీర్మానించబడునని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది.
వాయిదా తేది : 30-11-2022
(శ్రీకోర్టు వారి ఉత్తర్వులు మేరకు)
బాపట్ల శ్రీనివాసబాబ్జీ అడ్వకేట్
డోర్‌నెం :10-5-38, అరండల్‌పేట
నరసరావుపేట, పల్నాడు జిల్లా
సెల్ : 9440525914

మహారాజశ్రీ నరసరావుపేట XIII అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో
M.v.o.p : 49/2021
తన్నీరు శ్రీను @ గుంజి శ్రీను - పిటిషనర్
వర్సెస్
భువనగిరి వెంకయ్య మరియు 2 ఇతరులు - రెస్పాండెంట్లు
టు,
సాగి వెంకట సుబ్బారావు, తండ్రి కోటేశ్వరరావు
ఆర్/ఓ. డోర్‌నెం: 12-21-81/ఏ-7 సతీష్‌రోడ్, ప్రకాశ్‌నగర్ నరసరావుపేట, పల్నాడు జిల్లా.
పై నెంబరు గల దావాలో 2వ ప్రతివాది అయిన మీకు ఎన్ని పర్యాయములు శ్రీకోర్టు వారి నుండి మీకు దావా సమన్లు పంపినసూ బుద్ధిపూర్వకంగానే తీసుకొనక కాలయాపన చేయుచున్నందు వలన, సదరు దావా ది.30-11-2022వ తేదీన వాయిదా ఉన్నదని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయ మని, శ్రీ కోర్టు వారు ఆర్డర్ వేసియున్న తరిమిలా సదరు వాయిదా రోజున శ్రీకోర్టు వారి ఎదుట ఉదయం 10.30గం॥లకు వారు స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలియజేయవలెను, లేనిచో సదరు దావాను మీ పరోక్షమున తీర్మానించబడునని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది.
వాయిదా తేది : 30-11-2022
(శ్రీకోర్టు వారి ఉత్తర్వులు మేరకు)
బాపట్ల శ్రీనివాసబాబ్జీ అడ్వకేట్
డోర్‌నెం :10-5-38, అరండల్‌పేట
నరసరావుపేట, పల్నాడు జిల్లా
సెల్ : 9440525914

మహారాజశ్రీ నరసరావుపేట XIII అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో
M.v.o.p : 48/2021
గుంజి సుబ్బమ్మ @ సుబ్బులు - పిటిషనర్
వర్సెస్
భువనగిరి వెంకయ్య మరియు 2 ఇతరులు - రెస్పాండెంట్లు
టు,
సాగి వెంకట సుబ్బారావు, తండ్రి కోటేశ్వరరావు
ఆర్/ఓ. డోర్‌నెం: 12-21-81/ఏ-7 సతీష్ రోడ్, ప్రకాశ్‌నగర్ నరసరావుపేట, పల్నాడు జిల్లా.
పై నెంబరు గల దావాలో 2వ ప్రతివాది అయిన మీకు ఎన్ని పర్యాయములు శ్రీకోర్టు వారి నుండి మీకు దావా సమన్లు పంపినసూ బుద్ధిపూర్వకంగానే తీసుకొనక కాలయాపన చేయుచున్నందు వలన, సదరు దావా ది.30-11-2022వ తేదీన వాయిదా ఉన్నదని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయ మని, శ్రీ కోర్టు వారు ఆర్డర్ వేసియున్న తరిమిలా సదరు వాయిదా రోజున శ్రీకోర్టు వారి ఎదుట ఉదయం 10.30గం॥లకు వారు స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణ లను తెలియజేయవలెను, లేనిచో సదరు దావాను మీ పరోక్షమున తీర్మానించ బడునని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది.
వాయిదా తేది : 30-11-2022
(శ్రీకోర్టు వారి ఉత్తర్వులు మేరకు)
బాపట్ల శ్రీనివాసబాబ్జీ అడ్వకేట్
డోర్‌నెం :10-5-38, అరండల్‌పేట
నరసరావుపేట

## మోదీ గో బ్యాక్ నినాదాలతో దద్దరిల్లిన వినుకొండ

విశాలాంధ్ర-వినుకొండ : ప్రధాని నరేంద్ర మోదీ ఆంధ్ర రాష్ట్రానికి తీరని అన్యాయం చేశారని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్, సీపీఎం జిల్లా నాయకులు హనుమంత రెడ్డి అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 11, 12 తేదీలలో రాష్ట్రానికి వస్తున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తెలుపాలని వామపక్షాలు నిర్ణయించిన నేపథ్యంలో వినుకొండ పట్టణంలోని శివయ్య స్తూపం సెంటర్‌లో జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా 10 సంవత్సరాలు ఇస్తామని, అమరావతిని ఢిల్లీని తలదన్నే రాజధానిగా నిర్మించడానికి ఆర్థికంగా సహకరిస్తానని, విశాఖ రైల్వే జోన్, కడప స్టీల్ ఫ్యాక్టరీ, వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల ప్రాంతాల అభివృద్ధికి నిధులు ఇస్తామని, పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసేవరకు బాధ్యత నిర్వహిస్తామని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, ప్రతి పేదవాని బ్యాంకులో రూ.15 లక్షలు వేస్తామని, రైతు పండించిన పంటకు రెట్టింపు ఆదాయం వచ్చే విధంగా చేస్తానని, అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోదీ ఆయన అధికారంలోకి వచ్చి 8 సంవత్సరాలు గడుస్తుంటే ఇంతవరకు ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని విమర్శించారు. రాష్ట్రంలో ఉన్న ఏకైక భారీ పరిశ్రమ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న, లక్షలాదిమందికి ఉపాధి కల్పిస్తున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్‌పరం చేయటానికి పూనుకోవడాన్ని ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకం కార్మికులు, కష్టజీవులు మొత్తం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో తగుదునమ్మా అంటూ మాయమాటలు చెప్పుటకు రాష్ట్రానికి ప్రధాని మోదీ వస్తున్నారని, దీనిని వ్యతిరేకించవలసిన అధికార ప్రతిపక్ష పార్టీలు వైసీపీ, టీడీపీ, జనసేన మిన్నకుండిపోవడం బాధాకరమని, దీనిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. అధికార పార్టీ వైసీపీ ప్రధానమంత్రికి రెడ్ కార్పెట్ వేస్తూ వారి బహిరంగ సభకు జన సమీకరణ కూడా చేసి ప్రధానమంత్రికి ఘన స్వాగతం పలకడాన్ని తీవ్రంగా నిరసిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ప్రజా వ్యతిరేక విధానాల ఫలితంగా వీరి పాలనలో రాష్ట్రంలో అధిక ధరలు మండిపోతున్నాయని పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు రెట్టింపు మూడు రెట్లు పెరిగిపోయాయని సామాన్యుడు కొనలేని స్థితికి పరిస్థితి దిగజారిందని అన్నారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనను ఆంధ్ర రాష్ట్ర ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని రాష్ట్రంలో ఆయన పర్యటనను రెండు రోజులపాటు తీవ్రంగా నిరసన తెలియజేస్తామని అన్నారు. ప్రధానమంత్రికి అదానీ, అంబానీలకు లక్షల కోట్ల రూపాయలు ఆదాయం చేకూర్చి పెట్టడంలో ఉన్న శ్రద్ధ మన దేశంలో మన రాష్ట్రంలో ఉన్న పేద ప్రజల కోసం కార్మికులు కష్టజీవుల సమస్యలపై దృష్టి పెట్టరని అన్నారు. కార్పొరేట్ కంపెనీలు బడా పెట్టుబడుదారుల కోసమే ప్రధానమంత్రి అధికారంలోకి వచ్చారని అందుకే దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కారుచౌకగా కార్పొరేట్ వ్యక్తులకు అప్పజెబుతున్నారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీపీఐ కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము, రైతు సంఘం నాయకులు కంతేటి శివరామకృష్ణ, సీపీఐ మండల నాయకులు బూదాల సాగర్, పిన్నిబోయిన వెంకటేశ్వర్లు, ఎ.పవన్ కుమార్, ఆర్.వందనం, రైతు నాయకులు ముంద్రు కోటయ్య, షేక్ మస్తాన్, సాంబయ్య, జల్లెల వెంకటేశ్వర్లు, కె.మల్లికార్జున, బి.కిరణ్, తిరుమలయ్య, పద్మావతి, షేక్ మల్లికా, రమణ తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహనకే న్యాయ సదస్సులు

విశాలాంధ్ర-గురజాల: సామాన్యుడి ఇంటి ముందుకే న్యాయ సేవలు అందేలా చట్టాలపై అవగాహన కల్పించేందుకే న్యాయ సదస్సులు ఏర్పాటు చేస్తున్నారని గురజాల అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మంజులత అన్నారు. శుక్రవారం రెవెన్యూ డివిజన్ పరిధిలోని రెంటచింతలలోని సాగర్ మాత జూనియర్ కాలేజీలో గురజాల మండల న్యాయ సేవా కమిటీ అధ్వర్యంలో అవగాహన సదస్సు, ఔట్రీచ్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంజులత మాట్లాడుతూ విద్యార్థి దశలోనే ప్రతి ఒక్కరూ తమని తాము కాపాడుకోవడానికి చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. విద్యార్థులకు జాతీయ విద్యా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కలివెల ప్రభుదాస్, చీతిరాల కోటేశ్వరరావు, రెంటచింతల ఎస్సై సమీర్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## న్యూమోనియాపై అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర-శావల్యాపురం : న్యూమోనియా వ్యాధి వల్ల పిల్లలలో కలిగే పరిణామాలు, తీవ్రత గురించి గ్రామాలలోని ప్రజలకు వైద్య, ఆరోగ్య సిబ్బంది అవగాహన కల్పించాలని డీఎంహెచ్ఓ శోభారాణి అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని రికార్డులను, మందులను పరిశీలించారు. గర్భిణీలు, బాలింతలకు వేసే టీకాలను ఎఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పీలను అడిగి తెలుసుకున్నారు. న్యూమోనియా, లెప్రసీ ఇంటింటి సర్వేపై ఏఎన్ఎం, ఆశాలకు అవగాహన కల్పించారు. అనంతరం డ్రైడే ఫ్రైడేలో భాగంగా శావల్యాపురం గ్రామంలోని బీసీ కాలనీలోని గృహాలను సందర్శించి ఇళ్ల పరిసరాలలో ఉన్న పాత టైర్లు, డ్రమ్ములు, బిందెల్లో ఉన్న నిల్వనీటిని తొలిగించి, ప్రజలకు అవగాహన కల్పించి, కరపత్రాలను అందజేశారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి గీతాంజలి, మలేరియా అధికారి రత్నాకర్, వైద్యాధికారి సయ్యద్ ఇబ్రహీం, సీహెచ్ఓ వెంకటేశ్వరరావు, సూపర్‌వైజర్ అర్వపల్లి సూర్య కుమార్, సాయిగీత, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## పాల ఉత్పత్తిదారుల శ్రేయస్సే లక్ష్యం

విశాలాంధ్ర-నూజెండ్ల: పాల ఉత్పత్తిదారుల శ్రేయస్సే లక్ష్యంగా సంగం డెయిరీ నిరంతరం కృషి చేస్తుందని సర్పంచ్ కంచర్ల కోటేశ్వరమ్మ బాబు అన్నారు. మండలంలోని ములకలూరులో సంఘం అధ్యక్షులు కంచర్ల వెంకట్రావు ఆధ్వర్యంలో అత్యధికంగా పాలు పోసిన లబ్ధిదారులకు ప్రోత్సహకాలను శుక్రవారం అందజేశారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సంఘం డెయిరిలో పాలు పోసే వారికీ అనేక సదుపాయాలను కల్పిస్తుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మెగా వైద్యశిబిరం

విశాలాంధ్ర-పిడుగురాళ్ల: పిడుగురాళ్ల పట్టణంలోని అంజిరెడ్డి హాస్పటల్‌నందు శుక్రవారం మెగా వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని ప్రముఖ గుండె వైద్యనిపుణులు డాక్టర్ కోట శబరిగిరి ప్రారంభించారు. గుండె, అత్యవసర విభాగానికి సంబంధించి 85 మందికి పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రతిశుక్రవారం కార్డియాలజీ స్పెషలిస్ట్, ప్రతి బుధవారం న్యూరాలజీ, న్యూరోసర్జన్‌లు పాల్గొంటారని తెలిపారు. పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తిచేశారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-దుర్గి: మరమ్మతుల దృష్ట్యా కోలగుట్ల ముటుకూరు, నెహూనగర్ తండా, ధర్మవరం, అడిగొప్పల, పోలేపల్లి ఉప కేంద్రాల గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఎలక్ట్రికల్ ఎఇ.ఎం.రాంబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపోతుందని, ప్రజలు సరఫరా ఉన్న సమయంలో తమ అవసరాలు తీర్చుకోవాలని ఆయన కోరారు.

## టీడీపీ బలోపేతానికి కృషి చేయాలి : జీవీ

విశాలాంధ్ర-నరసరావుపేట: టీడీపీ బలోపేతానికి మహిళలు ఎంతో కృషి చేయాల్సిన అవసరం ఉందని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జి.వి ఆంజనేయులు అన్నారు. జిల్లా కార్యాలయంలో పల్నాడు జిల్లా తెలుగు మహిళా ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన జీవీ మాట్లాడుతూ జిల్లా తెలుగు మహిళలందరికి శుభాభినందనలు తెలియజేసారు. మహిళలు ప్రతి నియోజకవర్గాలలో వైసీపీ నాయకులు చేస్తున్న అరాచకాలని ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ అధికారంలోకి వచ్చే వరకు తమ సేవలను అందించాలని కోరారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక మహిళలపై అత్యాచారాలు పెరిగిపోయాయన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు, హెచ్ఆర్‌డీ సభ్యులు వల్లెపు నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి భీమినేని వందనా దేవి, రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి షేక్ జరీనా సుల్తాన్, కార్యదర్శి డాక్టర్ కర్నాటి వరలక్ష్మి, జిల్లా మహిళా కమిటీ పరిశీలకులు ఆకుల జయసత్య, రాష్ట్ర మహిళా నాయకురాలు మిరియాల రత్నకుమారి, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్ధన్ బాబు, పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్, అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, కార్యనిర్వాహక కార్యదర్శి కోసూరి వీరరాఘవులు, పల్నాడు జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ముంతాజ్ బేగం, జిల్లా మహిళా అధ్యక్షురాలు దాసరి ఉదయ శ్రీ, మహిళా ప్రధాన కార్యదర్శి గంగినేని లీలావతి, పల్నాడు జిల్లా మహిళా కమిటీ సభ్యులు, జిల్లా లోని ఏడూ నియోజకవర్గాల మహిళా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## వామపక్షాల నిరసన

విశాలాంధ్ర-నరసరావుపేట: ప్రధాని నరేంద్ర మోదీ విశాఖ పర్యటనను వ్యతిరేకిస్తూ వామ పక్ష పార్టీల రాష్ట్రవ్యాప్త నిరస నలో భాగంగా శుక్రవారం పల్నాడు జిల్లా సీపీఐ సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యురాలు డి.శివకుమారి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఏంజెల్ సెంటర్లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. పోలవరం ప్రాజెక్టు పూర్తిచేయాలని, రైల్వే జోన్ కేటాయించాలని, కడప స్టీల్ ప్లాంట్ నిర్మించాలని, ఉత్తరాంధ్ర రాయలసీమ వెనకబడిన ప్రాంతాలకి నిధులు కేటాయించాలని, ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని, అమరావతి రాజధానిగా ఉంచాలని డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ని ప్రైవేట్ పరం చేయొద్దని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు సిహెచ్ సత్యనారాయణ రాజు, వైదన వెంకట్, ఉప్పలపాటి రంగయ్య, ఎస్ దేవి, యువరాజు, షేక్ చిన్న సైదా, సిహెచ్ నాగేశ్వరావు, గోపి, టిడిపి పార్లమెంటు యువనేత ఎస్కే రఫీ, సిపిఎం నాయకులు కామినేని రామారావు, వెంకటేశ్వర రాజు, బోసు నాగేశ్వరావు, ఆంజనేయులు, ఎస్.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అబుల్ కలాం జయంతి

విశాలాంధ్ర - నకరికల్లు : భారత తొలి విద్యాశాఖ మంత్రి, తొలి ఉపరాష్ట్రపతి, స్వాతంత్ర సమరయోధుడు, భారతరత్న, గొప్ప విద్యా వేత్త, డాక్టర్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ 134వ జయంతిని ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నకరికల్లులోని ఎంపీపీ మెయిన్ పాఠశాల లోనూ, గుండ్లపల్లిలోని ఉర్దూ పాఠశాల విద్యార్థులకు క్రేయాన్సు, రంగు పెన్సిళ్లను పంపిణీ చేశారు. నకరికల్లులో నిర్వహించిన కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేదరమెట్ల స్వామి అధ్యక్షత వహించారు. ముందుగా అబుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి షేక్ సైదా, పాఠశాల ఉపాధ్యాయుడు కే లక్ష్మీనారాయణ, పీడీఎం జిల్లా సహాయ కార్యదర్శి షేక్ మస్తాన్ వలి, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు వి.కోటా నాయక్, ఎస్టీ నాయకులు రాంబాబు, సమాచార హక్కు ప్రచార ఐక్యవేదిక మండల అధ్యక్షుడు ముజావర్ జాన్ అహ్మద్, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ మండల కమ్యూనికేటర్ గుత్తికొండ చిన్న సైదా, యూత్ సభ్యులు బాండ్ మస్తాన్, యూసఫ్, కొండ కింద ఈసూబ్, జాకీర్ హుస్సేన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాలపై అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర-దుర్గి: ప్రధానమంత్రి అవాస్ యోజన పథకం క్రింద ఇళ్ళు మంజూరై రెండు సంవత్సరాలు అయినా నిర్మాణాలు జరగలేదని, సంబంధిత సిబ్బంది లబ్ధిదారులు నిర్మాణాలు చేపట్టే విధంగా వారికి అవగాహన చేసి భరోసా కల్పించాలని గురజాల రెవిన్యూ డివిజన్ డీఎల్ డీవో, మండల స్పెషలాఫీసర్ గబ్రూనాయక్ సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. స్థానిక సచివాలయంలో శుక్రవారం వెల్ఫేర్ అసిస్టెంట్లు, హౌసింగ్ సిబ్బందికి గృహ నిర్మాణాలపై ఆయన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ళు కట్టుకుంటామని ప్రొజిషన్ సర్టిఫికెట్స్ ఇచ్చిన వారికి ఇళ్ళు మంజూరు చేశామన్నారు. దీనిలో భాగంగా దుర్గిలో 21కి గాను 15ఇళ్ళు వివిధ దశల్లో నిర్మాణములో ఉన్నాయని, మిగిలిన 6 ఇళ్ళ నిర్మాణాలు జరగలేదని, ఆ ఇళ్ళు ఏ వాలంటీర్స్ పరిధిలో ఉన్నాయో గుర్తించి, వాటిని సచివాలయ సిబ్బంది దత్తత తీసుకుని లబ్ధిదారులు చేత త్వరగా నిర్మాణాలు జరిగే విధంగా చూడాలని సూచించారు. అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మండలంలో నాడు-నేడు పనులు జరుగుతున్న తీరును ఆయన పరిశీలించారు. కార్యక్రమానంతరం ఆయన ఇళ్ళు మంజూరైన స్థలం వద్దకు వెళ్ళి లబ్ధిదారునితో మాట్లాడారు. ఈ కార్యక్రమములో ఎంపీడీవో జీఎల్ గుప్తా, హౌసింగ్ ఎఇ.రాణి, సెక్రటరీ వై.వెంకటేష్, ఎన్.సైదులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డికి సన్మానం

విశాలాంధ్ర-దుర్గి : ప్రభుత్వ విప్, పార్టీ జిల్లా అధ్యక్షుడు, జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, మాచర్ల శాసన సభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పూల మాలలు, దుశ్శాలువాతో దుర్గి సొసైటీ మాజీ ప్రెసిడెంట్ కేశంశెట్టి అంజయ్య సన్మానించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ముటుకూరు గ్రామంలో ఎమ్మెల్యే పర్యటిస్తూ అంజయ్య ఇంటికి రావడంతో ఈ సన్మానం తలపెట్టారు. ఎంపీపీ ఏచూరి సునీతాసాయిశంకర్, సర్పంచ్ తోటకూర వెంకటనరసమ్మనాగేశ్వరావు, ఎంపీటీసీ పసుపులేటి వెంకట్రామయ్య, ఉప సర్పంచ్ గొంది నాసరయ్య, మండల పార్టీ అధ్యక్షుడు ఉన్నం పెద్దబాయి తదితరులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-శావల్యాపురం : గృహ నిర్మాణాలను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని తహశీల్దార్ షేక్ జాన్ సైదులు అన్నారు. మండలంలోని గంటవారిపాలెం, వేల్పూరు గ్రామాలలో ప్రధానమంత్రి అవాస్ యోజన పథకంలో నూతనంగా నిర్మిస్తున్న గృహాలను ఆయన శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని 11 గ్రామసచివాలయాల పరిధిలో 482 గృహాలకు ప్రతిపాద నలు పంపగా ప్రస్తుతం 217 గృహాలను ప్రభుత్వం మంజూరు చేసిందని, వాటిలో 57 మంది నిర్మాణాలు ప్రారంభించారని తెలిపారు. హౌసింగ్ ఏఈ విజయ్ కుమార్ మాట్లాడుతూ గృహ నిర్మాణాలకు దశల వారీగా ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తుందని, కొత్తగా నిర్మాణాలు ప్రారంభించే లబ్ధిదారులకు రూ.5 వేలను మొదటి విడత బిల్లుగా చెల్లిస్తున్నట్లు తెలిపారు. వీఆర్వో శ్రీనివాసరావు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పుష్పలత, గోపాల్ నాయక్, వలంటీర్ పులి గోపి తదితరులు పాల్గొన్నారు.

## అబుల్ కలాంకు ఘననివాళి

విశాలాంధ్ర-ఈపూరు : మౌలానా అబుల్ కలాం ఆజాద్ 134వ జయంతి వేడుకలు శుక్రవారం మండలంలోని ముప్పాళ్ళ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఆజాద్ జయంతిని పురస్కరించుకొని గ్రామంలోని గ్రంథాలయంలో అధికారిని ఎస్.నాగలక్ష్మితో కలిసి సీపీఐ నాయకులు ఊట్ల రామారావు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతరత్న మౌలానా అబుల్ కలాం అజాద్ మొదటగా పత్రికారంగానికి సేవలందించారని, మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయిపటేల్‌లతో కలిసి స్వాతంత్ర్య కోసం పోరాడిన వ్యక్తి అని గుర్తుచేశారు. భారతదేశానికి మొట్టమొదటి విద్యాశాఖా మంత్రిగా పనిచేశారని, ఆయన పుట్టిన రోజు జాతీయ విద్యా దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించిందని, హిందూ, ముస్లింల సమైఖ్యతను చాటిచెప్పడానికి అల్ హిలాల్ దినపత్రికను స్థాపించారని తెలిపారు. ముస్లీం సమాజాన్ని చైతన్యపరచడానికి ఆయన ఎంతో కృషి చేసిన గొప్ప మహనీయుడన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు నవీన్, అమర్నాథ్, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ ఆధ్వర్యంలో జంగిల్ క్లియరెన్స్

విశాలాంధ్ర-విజయపురిసౌత్: చింతల తండా నుంచి అనుపు వెళ్లే రహదారికి ఇరు వైపులా ముళ్ల చెట్లు విపరీతంగా పెరిగి వాహనదారులకు ఇబ్బందిగా మారాయి. ఈ రహదారిపై పలు మార్లు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. దీనితో విజయపురిసౌత్ గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు మైలపల్లి అప్పలరాజు, దవులపల్లి రంగా లు తమ సొంత నగదు వెచ్చించి శుక్రవారం జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టారు. మూల మలుపులు కావడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని శుక్రవారం కూడా ఇదే రహదారిపై బస్సు ఢీ కొని ద్విచక్రవాహనం పై ప్రయాణిస్తున్న వ్యక్తులకు గాయాలైన సంఘటన కలచివేసిందని ఈ నేపథ్యంలో తమ సొంత నగదును వెచ్చించి జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టినట్లు అప్పలరాజు, రంగా తెలిపారు. మానవత్వంతో వ్యవహరించి ప్రమాదాల నివారణకు నడుం బిగించడంపై పలువురి నుంచి ప్రసంశలు వెల్లువెత్తుతున్నాయి.

## నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

విశాలాంధ్ర - భట్టిప్రోలు : ప్రభుత్వ భవనాల నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించకుంటే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని క్వాలిటీ కంట్రోలు ఈఈ వేణుగోపాల రెడ్డి హెచ్చరించారు. మండలంలోని పెదపులివర్రు, ఐలవరం, కోనేటిపురం గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న గ్రామ సచి వాలయాలు, ఆర్‌బీకేలు తదితర భవనాల నిర్మాణాలను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవనాలు నియమ నిబంధనలకు లోబడి నిర్మించాలన్నారు. వేగవంతం చేసి అందుబాటులోకి తెచ్చేలా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. నిర్మాణాలపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డిఎల్ఎన్ రెడ్డి, పిఆర్ ఎఈఈ కెవిఎస్. రామచంద్రరావు, ప్రజాప్రతినిధులు, సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అబుల్ కలాం ఆజాద్‌కు ఘన నివాళి



విశాలాంధ్ర - భట్టిప్రోలు : భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని ఎంపీపీ డి.లలితకుమారి, జడ్‌పీటీసీ సభ్యురాలు టి.ఉదయ భాస్కరి అన్నారు ఆయన జయంతిని పురస్కరించుకుని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలకు గుర్తింపుగా భారతరత్న అవార్డు దక్కించుకున్నారంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖాధికారి జి. మీరయ్య, సూపరింటెండెంట్ జలజ, వెల్లటూరు పంచాయతీ కార్యదర్శి ఎ.రాంకుమార్ పాల్గొన్నారు. అలాగే స్థానిక తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలలో ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలకు గుర్తింపుగా ఆయన జన్మదినోత్సవాన్ని జాతీయ విద్యాదినోత్సవంగా జరుపుకుంటున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.రామకోటేశ్వరరావు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమామహేశ్వరరావు, శ్రీసత్యరత్న, లక్ష్మీపార్వతి, సీతామహాలక్ష్మీ, పప్పల దీప్తి, కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 18న ఖాజీపాలెంలో మెగా జాబ్‌మేళా

విశాలాంధ్ర - బాపట్ల : ఈ నెల 18వ తేదీన పిట్టలవానిపాలెం మండలంలోని ఖాజీపాలెంలో ఉన్న కేవీఆర్ అండ్ ఎంకెఆర్ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్ ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కె.రఘు తెలిపారు. జాబ్ మేళాకు సంబంధించిన బ్రోచర్‌ను కలెక్టర్ విజయకృష్ణన్ విడుదల చేశారు. ప్రముఖ కంపెనీల ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని విద్యార్హతను బట్టి జీతం ఉంటుందన్నారు. సమాచారం కోసం 9000130617, 9392545506,9347468946 నంబర్లకు కాల్ చేయాలని తెలిపారు.

## యువతకు అబుల్ కలాం ఆజాద్ ఆదర్శనీయం: జేసీ

విశాలాంధ్ర - బాపట్ల : నేటి యువతరానికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆదర్శనీయులని జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు తెలిపారు. ఆయన జయంతి కార్యక్రమం ముస్లిం మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలోని డీఆర్సీ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ పెట్టుబడి లేకుండా ఉన్నత సంపద సృష్టికి మూలమనది విద్య అని చెప్పారు. విద్యా, విజ్ఞానం ఎవరూ దొంగిలించలేని సంపదగా ఆయన అభివర్ణించారు. నేటి విద్యార్థులంతా అబుల్ కలాం ఆజాద్‌ను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన సూచించారు. 15 ఏళ్ల జైలు జీవితంలోనూ స్వాతంత్ర ఉద్యమానికే ప్రాధాన్యం ఇచ్చారన్నారు. దేశం నుంచి పాకిస్తాన్ విడిపోయే సమయంలో భారత్‌లోనే ఉండిపోయారన్నారు. ఆజాద్ పేరుతో దేశవ్యాప్తంగా విశ్వవిద్యాలయాలు ఏర్పాటయ్యాయని ఆయన గుర్తు చేశారు. జిల్లా రెవిన్యూ అధికారి కె.లక్ష్మిశివజ్యోతి మాట్లాడుతూ విద్యార్థి దశలో మంచి ప్రవర్తన అలవర్చుకోవాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులంతా అందిపుచ్చుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రామారావు, ముస్లిం మైనార్టీ సంక్షేమ శాఖ పర్యవేక్షకులు జాన్ సుందరం, ముస్లిం మత పెద్దలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను పౌర గ్రంథాలయ సంచాలకులు ఆదేశాల మేరకు గ్రంథాల అధికారి మోర్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం పిట్టలవానిపాలెం శాఖ గ్రంథాలయం నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అభివృద్ధి కమిటీ చైర్మన్ మున్నం చిన్న సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వేగేసిన మార్కండేయ రాజు, అభివృద్ధి కమిటీ మెంబర్ బేతాళ సుబ్బరాజు, మహిళా పోస్ట్మాన్ నీలం రోహిణి పాల్గొన్నారు.

## కోఆప్షన్ సభ్యులు సలీం రాజీనామా

విశాలాంధ్ర - భట్టిప్రోలు : మండల కోఆప్షన్ సభ్యులు షేక్ సలీం తన పదవికి, వైసీపీ సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పార్టీ స్థాపించిన నాటి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేశానని తనపై అక్రమంగా బనాయించిన కేసులు ఎత్తివేయించాలని మంత్రి మేరుగ నాగార్జున దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేకుండా పోయిందన్నారు. వైసీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్టపడి పని చేసిన వారికి గుర్తింపు ఉండేదని అధికారంలోకి వచ్చిన తరువాత ఆ పరిస్థితి మారిందన్నారు.

## లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం..

విశాలాంధ్ర - బాపట్ల : లింగ నిర్ధారణ గర్భస్రావం చేయటం చట్టరీత్యా నేరమని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షలు, గర్భస్రావం చేయటం అరికట్టేందుకు విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో 5 ఏళ్ల లోపు ఉన్న స్త్రీ పురుష నిష్పత్తులను గమనిస్తే ప్రతి 1000 మంది బాలురకు 913 మంది బాలికలు ఉండటం ఆందోళన కలిగించే విషయమన్నారు. ప్రస్తుతం ఉన్న టెక్నాలజీ గర్భస్థ శిశువు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోనట కొరకే ఉపయోగించాలని లింగ నిర్ధారణ కొరకు ఉపయోగించి మహిళా శిశువులను గర్భంలోనే తొలగించడం స్త్రీ పురుష నిష్పత్తిలో చాలా వ్యత్యాసం వస్తుందని భవిష్యత్తులో తీవ్ర పరిస్థితులకు దారితీస్తుందని తెలిపారు. జిల్లాలోని స్కానింగ్ సెంటర్లో మీద ప్రత్యేక దృష్టి ఉంచి చర్యలను తీసుకోవాలని ప్రజల్లో విస్తృత స్థాయి అవగాహన కలిగించాలని సిబ్బంది తెలిపారు. జిల్లా అడిషనల్ ఎస్పీ పి. మహేష్, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్ విజయమ్మ మాట్లాడుతూ స్త్రీ పురుష నిష్పత్తుల కొరకు మరింతగా కృషి చేస్తామని స్కాన్ సెంటర్ల, హాస్పిటల్స్ తనిఖీలు చేస్తామని తెలిపారు. మహిళల్ని ఉన్నత చదువులు వైపు ఆకర్షించి ఉన్నత శిఖరాలకు అధిరోహించేలాగా చేస్తే వివక్షత తగ్గుతుందని తెలిపారు.

## ఫిషింగ్ హబ్‌లకు స్థలాలు గుర్తించాలి: కలెక్టర్

విశాలాంధ్ర - బాపట్ల : ఫిషింగ్ హబ్‌లు, మినీ ఫిషింగ్ హబ్‌ల ఏర్పాటుకు అధికారులు యుద్ధ ప్రాతిపదికనా స్థలాలు గుర్తించాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఆదేశించారు. జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరుపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె శుక్రవారం స్థానిక స్పందన సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మత్స్య సంపద ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో జిల్లాకు మూడు ఫిషింగ్ హబ్‌లు, 276 మినీ ఫిషింగ్ హబ్‌లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. పట్టణ, గ్రామాలలో వాణిజ్య ప్రాంతాలలోనే వీటిని ఏర్పాటు చేయాలన్నారు. రైతుల సంక్షేమం కోసం ఆర్బీకేల పరిధిలో తొలి విడతగా జిల్లాకు 54 గోదాములు మంజూరు కాగా, రెండో విడతలో 79 గోదాములు, మూడో విడతలు 77 గోదాములను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. గర్భిణుల్లో రక్తహీనత నివారణపై చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయాల స్థాయిలో ఏఎన్ఎంలు సర్వే చేసి నిరంతరం పర్యవేక్షణ పెంచాలన్నారు. ఆరోగ్యకరమైన నవ సమాజ నిర్మాణానికి కృషి చేయాలన్నారు. సమావేశంలో సిపిఓ జి.భరత్, ప్రకాశం జడ్పీ సీఈవో బి.జాలిరెడ్డి, డి ఆర్ డి ఏ పిడి బి.అర్జున్ రావు, మత్స్య శాఖ అధికారి పి.సురేష్, డ్వామా పీడీ శంకర్ నాయక్, మహిళా సంక్షేమ శాఖ పిడి శైలజ, అధికారులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి బాటసారి అబుల్ కలాం

విశాలాంధ్ర - బాపట్ల : దేశంలో విద్య అభివృద్ధికి బాటలు వేసిన తొలి బాటసారి అబుల్ కలాం ఆజాద్ అని అడిషనల్ ఎస్పీ మహేష్ తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఆజాద్ 134వ జయంతి వేడుకలను నిర్వహించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ ఆజాద్ జీవితాన్ని ఆశయాలను ప్రస్తుత యువత, విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని ఉన్నతమైన విద్యను అభ్యసించి అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అర్.ఐ బి. శ్రీకాంత్ నాయక్, డిపిఓ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రానికి వచ్చే అర్హత మోదీకి లేదు: శ్రీధర్

విశాలాంధ్ర - బాపట్ల : రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తానని ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని ప్రగల్భాలు పలికిన ప్రధాని నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్ వచ్చేందుకు అనర్హుడని ఏఐటీయూసీ జిల్లా నాయకులు జేబీ శ్రీధర్ తెలిపారు. బాపట్ల పట్టణంలోని ఏఐటీయూసీ జిల్లా కార్యక్రమంలో శుక్ర వారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లా డుతూ రాష్ట్రంలోని అతిపెద్ద ఉక్కు కర్మాగారం విశాఖ ఉక్కును అమ్మటం దుర్మా ర్గపు చర్య అన్నారు. ఎంతో మంది కమ్యూనిస్టుల త్యాగఫలితంతో విశాఖ ఉక్కు కర్మాగారాన్ని సాధించుకున్నారన్నారు. ఉత్తరాంధ్రకు రైల్వే జోన్ ఇస్తానని, వెను కబడిన రాయలసీమకు ఉద్యోగాలు కల్పిస్తానని, విశాఖ నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతానని తిరుపతి సభలో హామీలు ఇచ్చిన మోదీ ఆ హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉన్న వైసీపీ, టీడీపీ, జనసేన మోదీ అనుకూలంగా మారి మోదీ ఎం చెప్పిన తల ఊపుతూ హామీలను అడగకుండా మౌనంగా ఉండటం సిగ్గు చేటన్నారు. హామీలు నెరవేర్చకుండా మోదీకి ఆంధ్రాలో కాలు పెట్టే అర్హత లేదని విమర్శించారు. మోదీ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. కార్మిక కర్షకులకు వ్యతిరేకంగా ఉండే ఏ పార్టీతోనైనా కయ్యానికి ఎప్పుడు సిద్ధమేనని శ్రీధర్ తెలిపారు. ఈ క్యాక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు షేక్ కరిముల్లా, సీపీఐ నాయకులు ముత్తిరెడ్డి నాగేశ్వరావు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి మామిడిబత్తుల అశోక్, శవనం హరిబాబు, రామకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పంట వివరాలు యాప్‌లో నమోదు చేయాలి

విశాలాంధ్ర - నిజాంపట్నం : రైతు పంట వివరాలను పంట కోత ప్రయోగం సీసీఈ యాప్‌లో నమోదు చేయాలని డివిజనల్ గణాంక శాఖాధికారి ఎం.రజని అన్నారు. మండలంలోని నిజాంపట్నం, గరువుపాలెం రైతు భరోసా కేంద్రాల నందు శుక్రవారం గ్రామ వ్యవసాయ సహాయకులకు సీసీఈ యాప్ నందు ఫారం -1 పంట నమోదు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాండమ్ నెంబర్లు, గ్రామ అడంగల్ మొత్తం సర్వే నెంబర్లు భాగించగా వచ్చు సర్వే సబ్ డివిజన్ నెంబర్‌లు ఆధారంగా ఎంపికైన రైతు పంట వివరాలు సీసీఈ యాప్‌లో వేగవంతంగా నమోదు చేయాలని ఆదేశించారు. ప్రత్యక్షంగా పొలం వద్ద అక్షాంశాలు, రేఖాంశాలు మధ్య సౌత్, వెస్ట్ కార్నర్‌లో రాండం నెంబర్ వారీగా 5x5 కొలతలుగా అర సెంటు విస్తీర్ణంలో రైతు ఏ రకం వరిపైరు వేసినది, పంట కోత కాలం వివరాలు యాప్‌లో నమోదు చేసి పూర్తి చేయాలని చెప్పారు. దీనివల్ల రైతుకు పంట నష్టం వాటిల్లినపుడు ఇన్సూరెన్స్ సదుపాయాలకు, పంట దిగుబడి అంచనా వేయుటకు ఈ కార్యక్రమం ఎంతో విలువైనదిగా పంట నమోదు ఖచ్చితత్వం కలిగి ఉండాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బుష్ పాల్గొన్నారు.